# ప్రతి పాఠశాల ఔషధ మొక్కల వనంలా మారాలి..

- అంతరించిపోతున్న వృక్ష జాతులు అందరూ కాపాడుకోవాలి
- ప్రకృతి ప్రేమికులు మొక్కల రాజశేఖర్
- "మై స్కూల్ హెర్బల్ గార్డెన్" కార్యక్రమానికి శ్రీకారం
- రామవరం ప్రభుత్వ పాఠశాలకు ఔషధ మొక్కల అందజేత
- పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన హెచ్‌ఎం, మొక్కల రాజశేఖర్




**కొత్తగూడెం, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

ప్రతి పాఠశాల ఔషధ మొక్కల వనంలా మారాలని, అంతరించిపోతున్న వృక్ష జాతులు అందరూ కాపాడుకోవాలని, ఈ బాధ్యత అందరిపై ఉందని ప్రకృతి ప్రేమికులు మొక్కల రాజశేఖర్ అన్నారు. ప్రతీ పాఠశాల, కార్యాలయాలు, పార్కులలో హెర్బల్ గార్డెన్స్ తయారుజేయాలని, అంతరించిపోతున్న వృక్ష జాతులు అందరూ కాపాడాలనే సంకల్పంలో ఇప్పటికీ 10 ఔషధ మొక్కల వనాలను తయారు జేయడం జరిగిందని ప్రకృతి ప్రేమికులు మొక్కల రాజశేఖర్ పేర్కొన్నారు. వినూత్న కార్యక్రమాలపై సమాజంపై ప్రజలకు మక్కువ పెరిగిలే.. మొక్కలు నాటేందుకు నిరంతరం శ్రమిస్తున్న మొక్కల రాజశేఖర్ బుధవారం "మై స్కూల్ హెర్బల్ గార్డెన్" అనే మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రామవరం హెచ్.ఎం. ఎస్.వి రాజుకి ఔషధ మొక్కలను అందించి వారితో విద్యార్థిని విద్యార్థులతో ఔషధ మొక్కలు నాటించారు. వాటి ఉపయోగాలు నేటి తరానికి అందించాలని కోరారు. హెచ్.ఎం ఎస్.వి రాజు మా పాటశాల హెర్బల్ గార్డెన్‌ను పోషించి పిల్లలకు వాటి ఉపయోగాలు తెలియజేస్తా మని అన్నారు. అనంతరం మొక్కల రాజశేఖర్ మాట్లాడుతూ.. హెర్బల్ గార్డెన్ లక్ష్యం ప్రతి ఒక్కరికీ మూలికలు, ఔషధ మొక్కల సంరక్షణ, సంప్రదాయ ఉపయోగాలపై అవగాహన కల్పించడ మేనన్నారు. ముఖ్యమైన మొక్కలను గుర్తించడం, సంరక్షించడం ఎలాగో తెలుసుకోవచ్చు న్నారు. వివిధ ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి ఈ మొక్కలను ముడి పదార్థాలుగా ఉపయోగించే ప్రైవేట్ రంగంతో ఔషధ, సుగంధ మొక్కల పెంపకందారుల మధ్య సంబంధాలను అభివృద్ధి చేయడంలో సహాయపడే వేదికలా తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ బాధ్యత యుతంగా ప్రతి ప్రత్యేక కార్యక్రమాలలో మొక్కలు నాటాలని తెలిపారు.






## రాయల శాంతయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు ఘన సత్కారం

**వైరా, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు రాయల శాంతయ్య ఆధ్వర్యంలో బుధవారం వైరా నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూలబొకే శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బొమ్మిడి మల్లికార్జున్, కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాస్, లక్ష్మీదేవిపల్లి బీసీ కాంగ్రెస్ నాయకుడు పంచాల నాగభూషణం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీటీసీ వేముల భారతి ప్రతాప్

**హైదరాబాద్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**



అశ్వరావుపేట ఎంపీటీసీ, తెలంగాణ రాష్ట్ర దిశా నాయకురాలు వేముల భారతి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు వేముల ప్రతాప్ దంపతులు బుధవారం హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్కను మర్యాదపూ ర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయడంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కీలకంగా వ్యవహరించనున్నారని తెలిపారు. సీతక్క నేతృత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై సీతక్క పోరాటానికి సమర శంఖం మోగించనున్నారని భారతి వ్యక్తం చేశారు. మహిళ శిశు సంక్షేమ మంత్రిగా మహిళల అభ్యున్నతకై నిరంతరం పోరాడతారని వారి సంక్షేమం కోసం పనిచేయడంలో సీతక్క అందవేసిన చేయని ఇందిరమ్మ రాజ్యంలో సీతక్క అధ్యాయనం చిర స్థాయి చిరస్థాయిగా నిలిచేలా పాలన ఉంటుందని తెలిపారు.



## మంత్రి పొంగులేటిని సత్కరించిన నూకల రంగారావు

**హైదరాబాద్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

హౌసింగ్ అండ్ రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాల్లో విజయ కేతనం ఎగురవేయడంలో తన మార్క్ చూపిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అభినంద నలు తెలిపారు. పేదల సంక్షేమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

